


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


Voice of the leader

ఎస్సీ ఎమ్మెల్యేలను జగన్ మరో చోటుకు బదిలీ చేస్తున్నారు. దళితులను అన్ని విధాలుగా మోసం చేసిన వ్యక్తి.. జగన్. దళితులకు న్యాయం చేసిన పార్టీ మాదే. దళితుల జీవితాల్లో మార్పు కోసమే జస్టిస్ పున్నయ్య కమిషన్ వేశాం. ఎన్టీఆర్.. నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్‌కు భారతరత్న, జీఎంసీ బాలయోగిని లోక్ సభ స్పీకర్‌గా పంపాం. విదేశీ విద్య పథకంలో అంబేద్కర్ పేరు తీసేశారు. నాలుగున్నర ఏళ్లలో ఆరువేల మంది ఎస్సీలపై దాడులు.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

ఆ నలుగురు ఎమ్మెల్యేలపై
**చర్యలు తీసుకోండి**
- స్పీకర్‌కు చంద్రబాబు జవాబు

3

**ఓటే మనందరి ఆయుధం: లోకేష్**

2

**విరిసిన తెలుగు పద్మాలు**
**వెంకయ్య, చిరంజీవికి పద్మ విభూషణ్**

2

# రాష్ట్రంలో ఓట్ల దొంగలు: చంద్రబాబు

### ఓటు ఉన్నదీ, లేనిదీ ఎప్పటికప్పుడు చూసుకోవాలని సూచన

### మీ ఓటు తీసి నకిలీ ఓట్లను చేరుస్తారు.. జాగ్రత్తగా ఉండాలని పిలుపు



అమరావతి: రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. అర్హుల ఓట్లు తీసేయడం, నకిలీ ఓట్లు చేర్చడమే ఆ ముఠా పని అని మండిపడ్డారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు ఉన్నవారందరికీ ఎక్స్ వేదికగా చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం. ఓటు ద్వారా మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే వీలు ఉంటుంది. అలాంటి మీ ఓటు ఉన్నదో, లేదో ఎప్పుడికప్పుడు తనిఖీ చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. 'మీ భవిష్యత్‌ను మార్చుకునేందుకు రాజ్యాంగం కల్పించిన అవకాశం ఓటు. పాలకులను ప్రశ్నించే అధికారం ఓటు. రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించేది ఓటు. మంచి సమాజాన్ని నిర్మించేది ఓటు. రాష్ట్రంలో కొత్తగా ఓట్ల దొంగలు వచ్చారు. మీ ఓటు తీసేస్తారు. లేదంటే మార్చేస్తారు. కావాలంటే నకిలీ ఓట్లు చేర్చేస్తారు. జాగ్రత్తగా ఉండండి. ఎప్పటికప్పుడు మీ ఓటు ఉందో లేదో చెక్ చేసుకోండి. ఓటు లేని వారు వెంటనే ఓటు కోసం దరఖాస్తు చేసుకోండి. ప్రజాస్వామ్యానికి మీ ఓటే పునాది. ఓటు హక్కును నిర్లక్ష్యం చేయొద్దు' అని చంద్రబాబు నాయుడు సూచించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి సంబంధించి తుది ఓటర్ల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఏడాదిలో 30 లక్షల దొంగ ఓట్లను ఎన్నికల అధికారులు తొలగించారు. ఆ ఓట్లపై ప్రతిపక్ష నేతలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమ పార్టీ మద్దతుదారుల ఓట్లను తొలగించారని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత చంద్రబాబు మీ ఓటు ఉందో లేదో తనిఖీ చేసుకోవాలని సూచించారు.

### అధర్మంపై

## ధర్మం విజయం ఖాయం

- అమరావతి ఉద్యమ ఫలం త్వరలోనే సిద్ధిస్తుంది
- రైతులకు, మహిళలకు ఉద్యమాభివందనాలు: లోకేష్



అమరావతి: అధర్మంపై ధర్మం విజయం సాధిస్తుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఉద్ఘాటించారు. రాజధాని అమరావతి కోసం అలుపెరుగని పోరు సాగిస్తున్న రైతులకు, మహిళలకు ఒక ప్రకటనలో లోకేష్ ఉద్యమాభివందనాలు తెలిపారు. ఉద్యమ ఫలం త్వరలోనే సిద్ధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కుట్రలు, కుతంత్రాలు, కుయుక్తులకు ఎదురొడ్డి అమరావతి నిలబడిందన్నారు. ప్రజా రాజధాని కోసం 1500 రోజులుగా నియంతపై పోరాడుతున్న రైతులకు శిరస్సు వంచి మొక్కుతున్నానన్నారు. అమరావతి కోసం పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించారు. వారి ఆశయం త్వరలోనే నెరవేరుతుందన్నారు. రాష్ట్రం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం భూమిని త్యాగం చేసిన రైతులకు న్యాయం జరుగుతుందన్నారు.

12

### కౌంట్‌డౌన్ కామెంట్రీ



ఇప్పటికిప్పుడు సీఎం పదవినుంచి దిగిపోయినా బాధపడను. దేవుడిని నమ్ముతా. అన్నీ ఆయనే చూస్తాడు. చంద్రబాబు విషయంలో ప్రతీకారమన్నది లేనే లేదు. కోర్టు తన పని తాను చేసింది.

తిరుపతి విద్యా సదస్సులో జగన్

అహంభావి ముఖంపైన
అలముకొనగ చీకటి..
వెలుగునింప వై-మూకలు
వెలిగించె ఫే-కుంపటి!!

యువనేతపై అల్లినారు
కళంకాల కల్పితాలు..
బెబ్బులినే భయపెట్టున
పిల్లకాకి పెటేపులు!!

సాగినంత కాలమంత
తనదనుకొను నియంత!
చారిత్రక తప్పిదాలె
చేస్తున్నడు బతుకంతా!!

పెరుగుట విరుగుటకే
అదే - కదా నానుడి
జగనన్నకు తప్పదింక
బాబుతోన దబిడిదిబిడి

- మహాదేవ

## పార్టీ తోడుంటుంది

- కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా
- బాధిత కుటుంబాలకు రూ.3లక్షలు ఆర్థిక సాయం



4

### రాజధాని రైతుల ధీరత్వానికి

## ఉద్యమాభివందనాలు

**మహిళామణులకు పాదాభివందనాలు: అచ్చెన్నాయుడు**

- రాజధాని కోసం పోరాడుతున్న రైతన్నలకు కేడీల పాలనలో బేడీలు
- దేశంలోనే 1500 రోజుల పాటు ఉద్యమించిన ఘనత అమరావతి రైతులకే దక్కుతుంది



3

### గిరిజనులు ఏకతాటిపై నడిచి

## జగన్‌ను గద్దె దించాలి

- తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో టీడీ జనార్ధన్ పిలుపు
- ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారు నాయక్ అధ్వర్యంలో గిరిజన సమస్యలపై చర్చ

3

## జగన్‌లో ఓటమి భయం

### ప్రజాగ్రహం తప్పదని గ్రహించే స్వరం మార్చాడు: షరీఫ్

- జగన్ కుటుంబంలో చిచ్చుపెట్టాల్సిన అవసరం టీడీపీకి, చంద్రబాబుకి లేదు.

5

## ఆరోగ్యశ్రీని నీరుగార్చిన జగన్

### - అశోక్‌బాబు

- ఆరోగ్యశ్రీ పరిధి పెంచామనడమే తప్ప పేదలకు ఒరిగింది శూన్యం

6

# ఓటే మనందరి ఆయుధం: లోకేష్

◆ రాష్ట్రంలో సైకో పాలన అంతానికి యువ ఓటర్లే కీలకం కావాలి

◆ త్వరలో ఏర్పడనున్న ప్రజా ప్రభుత్వానికి అంతా మద్దతుగా నిలవాలి



అమరావతి: రాష్ట్రంలో ప్రజాపాలన తీసుకు రావడానికి ప్రజలందరికీ ఉన్న ఏకైక ఆయుధం ఓటేనని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గుర్తు చేశారు. దీనిని సద్వినియోగించుకొని, వైసీపీ సైకో పాలన అంతమొందించడంలో యువ ఓటర్లంతా కీలకపాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మన ఓటే మన భవిష్యత్తు అని ప్రతిఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. వైసీపీ నిరంకుశత్వ పాలన పోవాలంటే ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన యువతీ, యువకులంతా స్వచ్ఛందంగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు - జనసేన అధినేత పవన్ కల్యాణ్ సారథ్యంలో యువతరం ఆకాంక్షలు, ఆశయాలను నెరవేర్చే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు.

రాష్ట్రంలో కొత్త పరిశ్రమలతో యువతకు ఉపాధి అవకాశాలు, సంపద పెంపుతో మెరుగైన సంక్షేమం కావాలంటే.. తెలుగుదేశం-జనసేన ప్రభుత్వాన్ని గెలిపించాలని లోకేష్ కోరారు. ప్రతి జిల్లా సమగ్ర అభివృద్ధి,ప్రభుత్వఉద్యోగాల భర్తీ టీడీపీకే సాధ్యమన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఏర్పాటు కానున్న ప్రజా ప్రభుత్వంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల భవిష్యత్ వారి ఓటు పైనే ఆధారపడి ఉందని, దీని ప్రాధాన్యతను అంతా గుర్తెరగాలని స్పష్టం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు అధికార యంత్రాంగానికి సహకరించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# జగన్ హ్యాండ్సప్.. వైసీపీ ప్యాకప్!

## నారా లోకేష్ వ్యంగ్యం




అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి జగన్ చేతులెత్తేశారని... వైసీపీ ప్యాకప్ అవుతుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఓడినా విచారం లేదంటూ, ఇప్పటికిప్పుడు సంతోషంగా దిగిపోతానన్న జగన్ వ్యాఖ్యలపై లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. 2024లో జగన్ ఇక ఉండరని.. ఈ ఏడాదికి బై బై జగన్ అంటూ ఆయన ట్వీట్ చేశారు. 'హ్యాపీగా దిగిపోతా.. ఎన్నికల ముందు జగన్ స్వరంలో నిరాశ' పేరుతో వచ్చిన వార్తను లోకేష్ షేర్ చేశారు. '56 నెలలుగా అధికారంలో ఉన్నాను, నేను బెటర్ గానే చేశానని అనుకుంటున్నా. ఎలాంటి విచారం లేదు. ఇప్పటికిప్పుడైనా సంతోషంగా దిగిపోతా' అంటూ జగన్ నిర్వేదాన్ని వ్యక్తం చేసినట్టు ఈ వార్తలో ఉంది. తిరుపతిలో జరుగుతున్న ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని సదరు పత్రిక పేర్కొంది.

# విరిసిన తెలుగు పద్మాలు

◆ వెంకయ్య, చిరంజీవికి పద్మ విభూషణ్

◆ ఐదుగురు తెలుగువాళ్లకు పద్మశ్రీ

◆ 132మందికి పురస్కారాలు ప్రకటించిన కేంద్రం





భారతదేశంలోని అత్యున్నత పౌరపురస్కారమైన పద్మ అవార్డులను గురువారం రాత్రి కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారిని ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. ప్రముఖ సినీ నటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పాటు ఐదుగురిని కేంద్రం పద్మవిభూషణ్‌తో గౌరవించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి 'పద్మ' పురస్కారాలు ప్రకటించగా.. ఐదుగురికి పద్మ విభూషణ్, 17మందికి పద్మభూషణ్, 110 మందిని పద్మశ్రీ అవార్డులు వరించాయి.

### పద్మ విభూషణ్

తెలుగువారిలో ప్రజావ్యవహారాల విభాగంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కళారంగం నుంచి మెగాస్టార్ చిరంజీవిని పద్మ విభూషణ్ వరించింది. అలాగే -కళారంగంలో తమిళనాడుకు చెందిన వైజయంతి మాల బాలి, సామాజిక సేవలో బిహార్ నుంచి బిందేశ్వర్ పాఠక్, కళారంగంలో తమిళనాడు నుంచి పద్మ సుబ్రమణ్యంలను అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ వరించింది.

### పద్మభూషణ్..

ఇక పద్మభూషణ్ వరించిన వారిలో ఎం.ఫాతిమా బీవి (ప్రజా వ్యవహారాలు) కేరళ, హార్మ ఎన్ కామా (సాహిత్యం, విద్య, జర్నలిజం) -మహారాష్ట్ర, మిథున్ చక్రవర్తి (కళలు)- పశ్చిమ బెంగాల్, సీతారామ్ కందాల్ (వాణిజ్యం, పరిశ్రమలు)- కర్ణాటక, యువాంగ్ లియూ (వాణిజ్యం, పరిశ్రమలు)- తైవాన్, అశ్విన్ బాలచంద్ మెహతా (వైద్యం) -మహారాష్ట్ర, సత్యబ్రత ముఖర్జీ (మరణానంతరం) (ప్రజా వ్యవహారాలు) - పశ్చిమ బెంగాల్, రామ్ నాయక్ (ప్రజా వ్యవహారాలు) మహారాష్ట్ర, తేజస్ మధుసూదన్ పటేల్ (వైద్యం) గుజరాత్, ఓలంచేరి రాజగోపాల్ (ప్రజా వ్యవహారాలు)- కేరళ, దత్తాత్రేయ అంబాదాస్ మయాలు (కళలు)- మహారాష్ట్ర, తోగ్దాన్ రిన్‌పోచే (మరణానంతరం) (ఆధ్యాత్మికం)- లధాఖ్, ప్యారేలాల్ శర్మ (కళలు)- మహారాష్ట్ర, చంద్రేశ్వర్ ప్రసాద్ ఠాకూర్ (వైద్యం) బీహార్, ఉషా ఉతప్ (కళలు) పశ్చిమబెంగాల్, కెప్టెన్ విజయకాంత్ (మరణానంతరం) (కళలు) తమిళనాడు, కుందన్ వ్యాస్ (సాహిత్యం, విద్య, జర్నలిజం) -మహారాష్ట్ర ఉన్నారు.

### పద్మశ్రీ వీరికే..

దేశం మొత్తంమ్మీద 110 మందికి పద్మశ్రీ ప్రకటిస్తే.. అందులో ఐదుగురు తెలుగువాళ్లుండటం గర్వకారణం. వారిలో -తెలంగాణకు చెందిన యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య, వేలు ఆనందాచారి, సాహిత్యరంగంలో కేతావత్ సోమ్ లాల్, నారాయణపేట జిల్లా దామరగిద్ద వాసి బుర్ర వీణ వాయిద్య కారుడు దాసరి కొండప్ప, ఏపీకి చెందిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరిలు ఉన్నారు.

సాంప్రదాయకంగా పురుషాధిక్య రంగంలో తనకంటూ ఒక స్థలాన్ని సృష్టించుకోవడానికి మూస పద్ధతులను అధిగమించిన భారతదేశపు తొలి మహిళా ఏనుగు మహౌట్ పార్వతి బారుకు పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రకటించారు. అలాగే.. కళలు విభాగంలో బిహార్‌కు చెందిన భార్యాభర్తలు శాంతిదేవి పాశ్వాన్, శివన్ పాశ్వాన్‌కు.. త్రిపురకు చెందిన చక్మా రేఖాకు కేంద్రం పద్మశ్రీని ప్రకటించింది.

# కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త**

## "అంతరాలపై విద్యా యుద్ధం, రాష్ట్రంలో పేదరికానికి నాణ్యమైన విద్యే సరైన మందు"

*ఇండియా టుడే సదస్సులో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి*



**నిప్పులాంటి నిజం**

- ఉపాధ్యాయ, లెక్చరర్, ప్రొఫెసర్ల పోస్టులు భర్తీ చేయకుండా, ఫీజు రీయింబర్స్ మెంట్ సకాలంలో సరైన రీతిలో ఇవ్వనందున రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు దిగజారింది నిజం కాదా?
- నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యలో చంద్రబాబు హయాంలో 3వ స్థానంలో ఉన్న ఏపీ, నేడు 19వ స్థానానికి పడిపోయింది వాస్తవం కాదా?
- 2022-23కి గాను కేంద్రం విడుదల చేసిన 'ఫౌండేషనల్ లెర్నింగ్ మరియు న్యూమరసీ నివేదిక' ప్రకారం దేశంలో ఏపీ 29వ స్థానంలోకి దిగజారిందనేది నిజం కాదా?
- కేంద్ర ప్రభుత్వ అధీనంలోని 'అరా' సంస్థ నివేదిక ప్రకారం 8వ తరగతి విద్యార్థులు 2వ తరగతి లెక్కలు కూడా చేయలేక పోతున్నారని వెల్లడి కాలేదా?
- పదవ తరగతి ఫలితాల్లో ఐదేళ్ల టీడీపీ పాలనలో సరాసరి ఉత్తీర్ణతా శాతం 92.9 శాతముంటే, అది నేడు 66.76శాతానికి దిగజారింది నిజం కాదా?
- ప్రభుత్వ పాఠశాలల నుంచి 7.50 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు తరలిపోయింది నిజం కాదా?
- దాదాపు 60వేల మంది ఇంజనీరింగ్, ఇతర కోర్సుల విద్యార్థులు నాణ్యమైన విద్యకోసం పొరుగురాష్ట్రాలకు తరలిపోయింది నిజం కాదా?
- చంద్రబాబు ప్రభుత్వం 5 ఏళ్లల్లో 2 డీఎస్సీలు నిర్వహించి 18 వేల ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేసింది నిజం కాదా? నాలుగున్నరేళ్లలో జగన్ ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయంది వాస్తవం కాదా?
- చంద్రబాబు బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు ఏర్పాటు చేసి, 2,45,000 మంది ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తే.. జగన్ రెడ్డి ఆ పథకాన్నే రద్దు చేసింది నిజం కాదా?
- ఎయిడెడ్ విద్యాసంస్థల భూముల్ని కొట్టేయడం కోసం, ఆ సంస్థల్నే నిర్వీర్యం చేసింది నిజం కాదా?
- ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం రద్దు చేసింది నిజం కాదా?
- ఐదు కొత్త మెడికల్ కాలేజీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు చెందిన 160 ఎంబీబీఎస్ సీట్లను ఓపెన్ కేటగిరిగి మార్చి, కోట్లరూపాయలకు అమ్ముకుంది నిజం కాదా?
- ఫీజు రీయింబర్స్ మెంట్ చంద్రబాబు 16 లక్షల మంది విద్యార్థులకు అందిస్తే, దాన్ని 9.86లక్షల మందికి.. అంటే, 6లక్షల మందికి కోత కోసింది నిజం కాదా?
- జీవో నెం-1 రద్దు ద్వారా గిరిజన ప్రాంతాల్లో పనిచేసే ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం చేసింది నిజం కాదా?
- రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులుంటే, కేవలం 44 లక్షల మందికే అమ్మఒడి ఇస్తున్నది నిజం కాదా? ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తామని, రూ.13వేలకు తగ్గించి, మాట తప్పింది వాస్తవం కాదా?
- విద్యార్థులకు ట్యాబుల పేరుతో దాదాపు రూ.1200 కోట్లు దోచుకున్నది వాస్తవం కాదా?
- నాడు-నేడు పేరుతో, ప్రభుత్వ పాఠశాలలకు రంగులేసే నెపంతో..ఇతర పనులు చేసినట్లు చెప్పి రూ.3వేలకోట్లు కొట్టేసింది నిజం కాదా?
- పాఠశాల ప్రాంగణాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి, హైకోర్టుతో ప్రభుత్వం మొట్టికాయలు వేయించుకున్నది నిజం కాదా?
- టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన స్టడీ సర్కిళ్లను జగన్ రద్దు చేయలేదా?
- ఉన్నత విద్యను అభ్యసించే వాళ్ల కోసం స్కిల్ డవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తే జగన్ వాటిని నిర్వీర్యం చేయలేదా?
- టీడీపీ 4,923 మంది బడుగు బలహీన వర్గాల విద్యార్థులను విదేశాల్లో చదివిస్తే జగన్ 5ఏళ్లుగా కేవలం 327 మందిని మాత్రమే పంపింది వాస్తవం కాదా?
- చేసిన విధ్వంసాన్ని కూడా అభివృద్ధిగా చెప్పుకోవడంలో నీకు నీవే సాటి జగన్‌రెడ్డి..కానీ ప్రజలు అంత అమాయకులు కాదు..!

చైతన్యరథం

# రాజధాని రైతుల ధీరత్వానికి ఉద్యమాభివందనాలు

## మహిళామణులకు పాదాభివందనాలు: అచ్చెన్నాయుడు

- రాజధాని కోసం పోరాడుతున్న రైతన్నలకు కేడీల పాలనలో బేడీలు
- దేశంలోనే 1500 రోజుల పాటు ఉద్యమించిన ఘనత అమరావతి రైతులకే దక్కుతుంది

అమరావతి: ప్రభుత్వం ఎంతగా అణచివేతకు పాల్పడుతున్నా వెరవక రాజధాని అమరావతి కోసం రైతులు, మహిళలు మొక్కవోని దీక్షతో ఉద్యమం కొనసాగిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజా రాజధాని అమరావతి విధ్వంసానికి శ్రీకారం చుట్టి గురువారానికి 1500 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఉద్యమంలో పాలుపంచుకుంటున్న వారికి ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు ఉద్యమాభివందనాలు తెలిపారు. భవిష్యత్ కోసం నిర్మించ తలపెట్టిన అమరావతిని పూర్తి చేయలేని పాలకులు మూడు రాజధానులంటూ రాష్ట్రం పరువు తీశారు.

ఏపీకి రాజధాని ఏది? అనే ప్రశ్నకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ ప్రజలను దిగజార్చారు. నాలుగున్నరేళ్లలో ఉద్యమాన్ని అణగదొక్కేందుకు, రైతుల గొంతు నొక్కేందుకు జగన్‌రెడ్డి ప్రభుత్వం చేయని అరాచకాలు లేవని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

రాజధాని కోసం రైతులు పాదయాత్ర చేపడితే జగన్‌రెడ్డి దానిని కర్కశంగా అడ్డుకున్నాడు. అమరావతిని విధ్వంసం చేసి



ప్రజల మనోభావాల్ని దెబ్బతీస్తున్నాడు. అమరావతి ఉద్యమాన్ని అణచివేసేందుకు వైసీపీ ప్రభుత్వం మొదటి నుండి కుట్రపూరితంగానే వ్యవహరిస్తోంది. దానిలో భాగంగానే 144 సెక్షన్, పోలీసు చట్టంలో సెక్షన్ 30 వంటివి ప్రయోగించి గ్రామాల్నీ తన గుప్పిట్లో పెట్టుకుని అరాచకాలకు తెగబడ్డారు.

ప్రజా రాజధాని అమరావతి కోసం 1500రోజులుగా ఉద్యమాలు చేస్తున్న రైతులు, మహిళలు పెయిడ్ ఆర్టిస్టులంటూ అవమానాలకు గురిచేశారు. రాజధాని మహిళల కట్టు, బొట్టులపై కూడా విమర్శలకు పాల్పడ్డారు. ఆఖరికి కేడీల పాలనలో రైతన్నలకు బేడీలు వేసిన నీచ చరిత్ర జగన్‌రెడ్డిదని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

పోలీసుల లాఠీ దెబ్బల్ని, హింసాకాండను తట్టుకుని, మహిళలు, రైతులు ముందు వరుసలో ఉండి అమరావతి ఉద్యమాన్ని నడిపించడం వారి ధీరత్వానికి నిదర్శనం. న్యాయ దేవతని నమ్ముకున్న రైతులు హైకోర్టు, సుప్రీంకోర్టులకు వెళ్ళి వరుస విజయాలు సాధించడం జగన్‌రెడ్డికి చెంపపెట్టు. అమరావతిలో రాజధాని నిర్మాణం కోసం 33వేల ఎకరాల భూములిచ్చిన రైతుల మనోభావలను దెబ్బతీసేలా జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నాడు.

అమరావతి పోరాటంలో 275 మంది రైతుల మరణానికి జగన్‌రెడ్డి కారకులయ్యాడు. నూరు గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకు చస్తుందన్నట్లుగా 151 సీట్లు వచ్చాయని విర్రవీగిన జగన్‌రెడ్డి.. ఒక్క అమరావతి అంశంతోనే మట్టి కరవడం తథ్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# గిరిజనులు ఏకతాటిపై నడిచి జగన్‌ను గద్దె దించాలి

**తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో టీడీ జనార్ధన్ పిలుపు**

**- ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ధారు నాయక్ ఆధ్వర్యంలో గిరిజన సమస్యలపై చర్చ**

అమరావతి: గిరిజనులందరూ ఏకతాటిపై నడిచి జగన్‌రెడ్డిని గద్దె దించాలని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ, టీడీ జనార్దన్ పిలుపు ఇచ్చారు. జగన్‌రెడ్డి పాలనలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాబోయే ఎన్నికల్లో గిరిజనుల వ్యూహం ఎలా ఉండాలో చర్చించేందుకు మంగళగిరిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో గురువారం తెదేపా ఎస్టీ సెల్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా టీడీ జనార్ధన్ పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన భూములను, సంపదను యథేచ్ఛగా దోచుకున్నారన్నారు. గిరిజనులకు రాజ్యాంగపరంగా అమలు కావాల్సిన, తెదేపా ప్రభుత్వం గిరిజనులు తమ సొంత కాళ్లపై నిలబడేందుకు తీసుకొచ్చిన 16 గిరిజన సంక్షేమ పథకాలను రద్దు చేసిన గిరిజన వ్యతిరేకి జగన్‌రెడ్డి అని అన్నారు. జగన్‌రెడ్డిని అధికారం నుంచి తప్పించకపోతే గిరిజనుల అస్థిత్వమే ప్రమాదంలో పడుతుంది. జగన్‌రెడ్డి గిరిజన వ్యతిరేక కార్యక్రమాలపై గిరిజనులంతా ఏకమై గిరిజనులను ఏకతాటిపై నడిపిన బిర్సాముండా స్పూర్తితో పనిచేసి జగన్‌రెడ్డిని గద్దెదించాలని కోరారు.



తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధారు నాయక్ మాట్లాడుతూ... జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రూ.5 వేల కోట్ల ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు నవరత్నాలకు మళ్లించారని దుయ్యబట్టారు. తెదేపా హయాంలో స్వయం ఉపాధి పథకాల అమలుతో కళకళలాడిన గిరిజన యువత నేడు గంజాయి మత్తులో కొట్టుమిట్టాడుతోంది.ఏజెన్సీ ప్రాంతాల్లో చంద్రబాబునాయుడు గిరిజనులచే కాఫీ పండిస్తే నేడు జగన్‌రెడ్డి వారి చేత గంజాయి పండించేలా ఒత్తిడి చేస్తున్నారు. రాష్ట్రంలో అక్కరకు రాని అంబులెన్సులు సమయానికి రాకపోవడంతో గిరిజనులు ప్రాణాలు కోల్పోతున్నారు. వైద్యం కోసం డోలీల్లో ఆసుపత్రులకు తీసుకెళ్లినా సౌకర్యాల లేమితో గిరిజనులు ప్రాణాలు గాలిలో దీపాలైనాయి. రాబోయే నాలుగు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం రాబోతోందని... గిరిజనులకు మంచి రోజులు రాబోతున్నాయని, జగన్‌రెడ్డి నిలిపేసిన గిరిజన సంక్షేమ పథకాలను తిరిగి పునరుద్ధరిస్తామని అన్నారు.

తెదేపా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మహ్మద్ నజీర్ మాట్లాడుతూ గిరిజనులకు అన్యాయం చేసినావారు నోరు మెదపలేరనే భావనతో జగన్‌రెడ్డి గిరిజనులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు.

రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, ముస్లింలపై వైసీపీ రౌడీ మూకలు పేట్రేగిపోయి దాడులకు పాల్పడుతున్నారు. పాదయాత్రలో ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తానని చెప్పిన జగన్‌రెడ్డి నేడు తండాలు, గూడేలలో ఉంటేనే ఇస్తానంటూ తనపెత్తందారీ విధానాన్ని కొనసాగిస్తున్నారు. దేశంలోనే అతి పెద్ద పెత్తందారైన జగన్‌రెడ్డిని ఇంటికి పంపాల్సిన బాధ్యత గిరిజనులు తీసుకోవాలని పిలుపు ఇచ్చారు.

కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మానికల ఏడుకొండలు, కార్యదర్శి మొగిలి కల్లయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు కత్తి పద్మ, మాజీ జెడ్‌పి ఛైర్‌పర్సన్ కాంతమ్మ, సోమ్లా నాయక్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కాళియానాయక్,కళావతి, ఈగా రామ్‌దాస్,జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆ నలుగురు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి

**- స్పీకర్‌కు చంద్రబాబు జవాబు**

అమరావతి: తెలుగుదేశం పార్టీ నిర్ణయం మేరకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ ఇచ్చామని, వారిపై చర్యలు తీసుకోవాలని శాసనసభ స్పీకర్‌ను పార్టీ అధినేత చంద్రబాబు కోరారు. వైకాపాలో చేరిన తెదేపా ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కరణం బలరాం, వాసుపల్లి గణేష్, మద్దాలి గిరిని అనర్హులుగా ప్రకటించాలని ఇప్పటికే పార్టీ విప్ డోలా బాలవీరాంజనేయస్వామి పిటిషన్ వేశారు. డోలా ఇచ్చిన అనర్హత పిటిషన్‌పై శాసనసభ స్పీకర్... తెదేపా అధినేత అభిప్రాయం కోరారు. ఈ మేరకు తన అభిప్రాయాన్ని చంద్రబాబు స్పీకర్‌కు తెలియజేశారు. పార్టీ



నిర్ణయం మేరకే అనర్హత పిటిషన్ ఇచ్చామని, చర్యలు తీసుకోవాలి స్పీకర్‌కు బదులిచ్చారు.

## రాజీనామా ఆమోదంపై హైకోర్టుకు గంటా

అమరావతి: తన రాజీనామా ఆమోదంపై హైకోర్టును టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు హైకోర్టును ఆశ్రయించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ 2021, ఫిబ్రవరి 6న ఎమ్మెల్యే పదవికి గంటా రాజీనామా చేయగా ఎట్టకేలకు స్పీకర్ దానిని ఈ నెల 23వ తేదీన ఆమోదించారు. ఈ విషయంపై గంటా శ్రీనివాసరావు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. మూడేళ్ల కింద చేసిన రాజీనామాను ఇప్పుడు, తనను అడగకుండానే ఆమోదించడంపై అభ్యంతరం తెలిపారు. రాజీనామా ఆమోదంలో ప్రొసీజర్ ఫాలోకాలేదని పేర్కొంటూ



స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్ చేశారు. గంటా పిటిషన్ ఈ నెల 29న విచారణకు రానుంది.



## జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం

**రాజధాని రైతుల హెచ్చరిక**

అమరావతి: రాజధాని అమరావతిని నాశనం చేయాలనుకున్న సీఎం జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఓడించడం ద్వారా రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని ఆ ప్రాంత రైతులు హెచ్చరించారు. అమరావతి ఉద్యమం 1500 రోజులకు చేరిన సందర్భంగా రాజధాని పరిధిలోని మందడం, తుళ్లూరు, వెలగపూడి తదితర గ్రామాల్లో గురువారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. వెలగపూడిలో ఐకాస నేత పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ... వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు సమర శంఖం పూరిస్తామన్నారు.

గత 1500 రోజులుగా పోరాడుతున్న రైతులు... రానున్న ఎన్నికల్లో తప్పనిసరిగా రాజకీయ నిర్ణయం తీసుకుని జగన్‌ను ఓడిస్తారని చెప్పారు. మహిళా రైతులు మాట్లాడుతూ... అమరావతికి భూములిచ్చిన రైతులను ఇబ్బందులు పెట్టిన జగన్... రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయన అనాలోచిత నిర్ణయంతో అనేక మంది చనిపోయారని, మరో రెండు నెలల్లో రాజధాని రైతుల కష్టాలు తీరబోతున్నాయని చెప్పారు.

# పార్టీ తోడుంటుంది

## కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి భరోసా | బాధిత కుటుంబాలకు రూ.3లక్షలు ఆర్థిక సాయం





అమలాపురం: అధైర్యపడొద్దు... పార్టీ మీ వెన్నంటే ఉందని కుటుంబ పెద్దలను కోల్పోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి భరోసా ఇచ్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గురువారం పీ గన్నవరం, అమలాపురం, రాజోలు,మండపేట నియోజకవర్గాల్లో పర్యటించారు. మొదటగా పీ గన్నవరం నియోజకవర్గం, ఐనవల్లి మండలం, ఎస్ మూలపొలెం గ్రామంలో పార్టీ కార్యకర్త మోరెంపూడి మీరాసాహెబ్ కుటుంబాన్ని పరామర్శించారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపానికి గురై మీరాసాహెబ్ (52) గత ఏడాది అక్టోబర్ 25వ తేదీన గుండెపోటుతో మృతి చెందారు. మీరాసాహెబ్ భార్య దుర్గమ్మ,తమ్ముడు బాలరాజును భువనేశ్వరి పరామర్శించి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రూ.3 లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు. అనంతరం అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం, చల్లపల్లి గ్రామంలో సాలాది విశ్వనాథం కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక విశ్వ నాథం(58) గత ఏడాది అక్టోబర్ 20న గుండెపోటుతో మృతిచెందారు. విశ్వనాథం భార్య ఆదిలక్ష్మి, కుమార్తెలు జీవనజ్యోతి, రత్నకుమారి, కాంతలక్ష్మిలను భువనేశ్వరి ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారికి రూ.3 లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం అమలాపురం నియోజకవర్గం, అల్లవరం మండలం,రెల్లుగడ్డ గ్రామంలో కార్యకర్త నడింపల్లి పల్లంరాజు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. పల్లంరాజు (77), గత ఏడాది అక్టోబర్ 1వ తేదీన గుండెపోటుతో మృతిచెందారు. పల్లంరాజు భార్య అన్నపూర్ణ, కొడుకు వెంకటరాజు, కుమార్తె దుర్గలను భువనేశ్వరి ఓదార్చారు. రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం రాజోలు నియోజకవర్గం, మల్కిపురం మండలం, విశ్వేశ్వరాయపురం గ్రామంలో పార్టీ కార్యకర్త చెల్లుబోయిన నరసింహారావు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక నరసింహారావు(57) గత ఏడాది సెప్టెంబర్ 9న గుండెపోటుతో మృతిచెందారు. నరసింహారావు భార్య వెంకటలక్ష్మి,కుమారుడు చంద్రకాంత్‌లను భువనేశ్వరి ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి రూ.3లక్షల ఆర్థికసాయం అందించారు. అనంతరం రాజోలు నియోజకవర్గం, రాజోలు మండలం, సోంపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త సరెళ్ల పెద్దిరాజు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక పెద్దిరాజు(57), గత ఏడాది అక్టోబర్ 17న గుండెపోటుతో మృతిచెందారు. పెద్దిరాజు కుమారుడు రాంబాబు, కోడలు నాగలక్ష్మి, మనుమరాలు జాస్మిన్‌లను భువనేశ్వరి పరామర్శించి,వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థిక సాయం చేశారు. అనంతరం మండపేట నియోజకవర్గం,కపిలేశ్వరపురం మండలం, నల్లూరు గ్రామంలో పార్టీకార్యకర్త జొన్నకూటి రాజు కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. రాజు కుమార్తె అన్నపూర్ణ, కుమారుడు విజయ్‌కుమార్‌లను భువనేశ్వరి పరామర్శించి, ఓదార్చారు. రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థిక సాయంచేశారు. చివరిగా మండపేట నియోజకవర్గం, మండపేట మండలం, పాలతోడు గ్రామంలో మందపల్లి ధర్మరాజు కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక ధర్మరాజు(51), గతఏడాది సెప్టెంబర్ 17న గుండెపోటుతో మృతిచెందారు. ధర్మరాజు భార్య మందపల్లి జ్యోతి, కుమార్తెలు వినీల, ప్రమీళ, కుమారుడు వరుణ్‌లను భువనేశ్వరి ఓదార్చి,ధైర్యం చెప్పారు. రూ.3లక్షల ఆర్థికసాయం చేసి ధైర్యం చెప్పారు. పరామర్శల అనంతరం అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం,బలభద్రపురం గ్రామంలోబస చేశారు.

### నిజం గెలవాలి శుక్రవారం షెడ్యూల్:

- ఉదయం 10:00 - అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం, బలభద్రపురం ఎం.ఎస్. ఆర్ ఫంక్షన్ హాల్ విడిది కేంద్రం నుండి భువనేశ్వరి ప్రారంభమవుతారు.
- 10:30 - అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం, బిక్కవోలు గ్రామంలో కార్యకర్త రమణ కుటుంబాన్ని పరామర్శిస్తారు.
- మధ్యాహ్నం 12:45 - తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం, నిడదవోలు మండలం, కలవచర్ల గ్రామంలో కార్యకర్త మన్నెం శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శిస్తారు.
- 1:10 - నిడదవోలు మండలం, పందలపర్రు గ్రామంలో కార్యకర్త బోగిరెడ్డి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శిస్తారు.
- 1:55 - నిడదవోలు మండలం, తిమ్మరాజుపాలెం గ్రామంలో కార్యకర్త కుసుమె వెంకటలక్ష్మి కుటుంబాన్ని పరామర్శిస్తారు.
- 2:55 - కోవూరు నియోజకవర్గం, చాగల్లు మండలం, బ్రాహ్మణగూడెం గ్రామంలో భోజన విరామం.
- సాయంత్రం 4:10 - రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, కాటవరం గ్రామంలో కార్యకర్త దాసరి హరిప్రసాద్ కుటుంబాన్ని పరామర్శిస్తారు.
- 5:05 - రాజమండ్రి విమానాశ్రయం నుండి హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతారు.















# జగన్‌లో ఓటమి భయం

## ప్రజాగ్రహం తప్పదని గ్రహించే స్వరం మార్చాడు: షరీఫ్

- 2021లో 'నా వెంట్రుక కూడా పీకలేరన్న' వ్యక్తి, ఇప్పుడు సంతోషంగా దిగిపోతాను అంటున్నాడు
- ప్రజల్లో వ్యతిరేతం ఉన్నందునే అప్రజాస్వామిక విధానాలు నమ్ముకున్నాడు
- జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు ఆయన్ని తరిమికొట్టడం ఖాయం
- బాబాయ్‌ను తనకు పోటీగా పెట్టారంటున్న జగన్ రెడ్డి... అదే బాబాయ్‌కి గొడ్డలిపోటు వేసింది నిజం కాదా?
- ప్రజల మనసుల్లో ఉన్నదే షర్మిల చెబుతున్నారు
- జగన్ తప్ప ఆ కుటుంబంలో ఎవరూ ఎదగకూడదా?
- జగన్ కుటుంబంలో చిచ్చుపెట్టాల్సిన అవసరం టీడీపీకి, చంద్రబాబుకి లేదు.



అమరావతి: జగన్‌రెడ్డి స్వరం మారుతోందని, గతంలో ఉన్న ధైర్యం, నమ్మకం పూర్తిగా సన్నగిల్లినట్టు తాజాగా ఆయన మాటల్ని బట్టి తెలుస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్ అన్నారు. 2021లో ఎవరినీ లెక్కచేయకుండా అహంకారంతో విర్రవీగిన ముఖ్యమంత్రి, ఒకానొక సందర్భంలో 'నా వెంట్రుక కూడా పీకలేరు' అన్న విషయం ప్రజలు గుర్తించాలని, ఆదే వ్యక్తి ఇప్పుడు పీకేసినా పర్వాలేదు అంటున్నాడని ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2021లో 'నా వెంట్రుక కూడా పీకలేరు' అన్న వ్యక్తే, 2022లో నన్ను నమ్మండి అని ప్రజల్ని వేడుకునే పరిస్థితికి వచ్చాడు.. 2023 వచ్చేసరికి మరింత దిగజారి 'మిమ్మల్నే నమ్ముకున్నాను' అనే దీనావస్థకు వచ్చాడు.. ఇప్పుడు ఏకంగా ప్రజలు ఇక తనను, తన ప్రభుత్వాన్ని నమ్మడంలేదని గ్రహించి, చివరకు 'ఓడిపోయినా పరవాలేదు... సంతోషంగా దిగిపోతాను' అనడం ఆయనలో పరాకాష్టకు చేరిన ఓటమి భయానికి నిదర్శనం అన్నారు.

### ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారన్న భయంతోనే..

ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందన్న భయంతోనే జగన్‌రెడ్డి,అనేకరకాలుగా అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతున్నాడు. జగన్ అక్రమాల కారణంగానే ఈ ఏడాది జనవరి 5న రావాల్సిన ఓటర్‌జాబితా 22న విడుదలైంది. ఓటర్ల జాబితాలో ప్రభుత్వం అనేక అవకతవకలకు, అక్రమాలకు పాల్పడిందినేది వాస్తవం. ప్రజలు తనకు, తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్న భయంతోనే జగన్‌రెడ్డి చివరకు దొంగఓట్లను, నకిలీ ఓటర్లను నమ్ముకునే దుస్థితికి దిగజారాదని షరీఫ్ విమర్శించారు.

### వివిధ వర్గాల ఆగ్రహం చవిచూడటం ఖాయం

మరోవైపు 42 రోజులకు పైగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేస్తున్న లక్షా 05వేలకు పైగా ఉన్న అంగన్‌వాడీ సిబ్బంది, వారి కుటుంబాల ఆగ్రహం కూడా ముఖ్యమంత్రికి బోధపడినట్లుంది. వారితో పాటు తాను సాగించిన ఇసుక దోపిడీలో సమిధ లుగా మారిన 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు సహా, ఇతరత్రా వృత్తుల వారు జగన్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. వారితోపాటు 3 లక్షల మంది పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమను మోసగించిన జగన్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పడానికి ఉగ్రరూపంతో ఎదురుచూస్తున్నారు. అందరికంటే అధికంగా జగన్‌రెడ్డి నిర్వాకంతో మహిళలు దారుణంగా మోసపోయారు. ఇంటిని నడిపించాల్సిన గృహిణులు సహా, విద్యార్థినులు.. యువతులు.. వృద్ధమహిళల వరకు అందరూ జగన్‌రెడ్డి బాధితులే. మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి మహిళలను దారుణంగా మోసగించినందుకు రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డి అతివల ఆగ్రహం చవిచూడటం ఖాయం. రుణ మాఫీ చేస్తాను, పావలావడ్డీ రుణ పరిమితి పెంచుతానని చెప్పి మోసగించాడన్న అక్కసుతో డ్వాక్రా మహిళలు కూడా జగన్‌రెడ్డిపై కన్నెర్ర చేస్తున్నారని షరీఫ్ అన్నారు.

### పట్టిపీడిస్తున్న భయానికి సంకేతాలు

ప్రజల సొమ్ముతో రాష్ట్రంలో చేసుకుంటున్న ప్రచారం చాలదన్నట్లు డబ్బులిచ్చి మరీ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జగన్‌రెడ్డి మాట్లాడిన మాటలు ఆయన్ని పట్టిపీడిస్తున్న ఓటమి భయానికి నిదర్శనం. త్వరలో రాష్ట్రంలో జరిగే ఎన్నికలు జగన్‌రెడ్డికి, వైసీపీకి చివరి ఎన్నికలు. ఒక్క ఛాన్స్ అని గతంలో బతిమాలితే నమ్మి ప్రజలు అధికారమిచ్చారు. జగన్‌రెడ్డికి జనం ఇచ్చిన ఒక్క ఛాన్స్ అయిపోయింది. బటన్ నొక్కి మరీ ప్రజలకు సంక్షేమం అందించానని జగన్ చెప్పు కోవడమే గానీ, ఆయన మోసకారి సంక్షేమంపై ప్రజలు సంతోషంగా లేరని కూడా తేలిపోయింది. వాస్తవాలన్నీ అర్థమయ్యే దేవుడిదే భారం... సంతోషంగా దిగిపోతాను అని వైరాగ్యంగా మాట్లాడుతున్నాడు. రూ.10 లక్షల కోట్ల అప్పులభారం రాష్ట్రంపై వేసిన జగన్‌రెడ్డి, తమ సంపద పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదనే వాస్తవాన్ని ప్రజలు గమనించారు. కల్తీ మద్యం అమ్ముతూ వేలకోట్లు గడించిన జగన్‌రెడ్డి, అదే మద్యాన్ని అడ్డం పెట్టుకొని వచ్చే ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టడానికి ప్రయత్నిస్తున్నాడని షరీఫ్ ఆరోపించారు.

### విద్యారంగ ప్రమాణాలు దిగజార్చారు

జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులకు అంతేలేదు. ఆయా వర్గాల సంక్షేమానికి వెచ్చించాల్సిన నిధుల్ని కూడా జగన్ దారి మళ్లించడంతో దళితులు, బడుగు బలహీన వర్గాలు జగన్‌రెడ్డికి తగిన శాస్తి చేసేందుకు ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వసంస్థ ఆరా నివేదిక ప్రకారం రాష్ట్రంలో 8వతరగతి విద్యార్థులు రెండో తరగతి లెక్కలు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు. కాదనలేని ఈ వాస్తవం జగన్‌రెడ్డి నాడు-నేడు పేరుతో రాష్ట్ర విద్యారంగాన్ని, విద్యా ప్రమాణాల్ని ఏ విధంగా దిగజార్చారో చెప్పడానికి నిదర్శనంగా నిలుస్తోందని షరీఫ్ చెప్పారు.

### ప్రజల గురించి ఆలోచించడు

జగన్‌రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు ఆయన్ని నమ్మే స్థితిలో లేరు. ఏ రకంగా ప్రలోభ పెట్టినా, ఎంతగా ప్రాధేయపడినా, దేవుడి ఆశీస్సులు ఉన్నాయని చెప్పినా ఎలాంటి ఉపయోగం ఉండదు. జగన్‌రెడ్డికి ఇంకా 70రోజుల సమయం ఉంది. చివరి ఘడియల్లో అధికారం అడ్డుపెట్టుకొని గడించిన లక్షలకోట్ల అవినీతి సొమ్ముని కాపాడుకోవడానికి జగన్‌రెడ్డి వెంపర్లాడతాడు తప్ప, ప్రజలు.. రాష్ట్రం గురించి ఆలోచించడని స్పష్టంగా చెప్పగలం. తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తుందన్న నమ్మకంతో ప్రజలు ఉన్నారని షరీఫ్ చెప్పారు.

### జగన్ తప్ప ఆయన కుటుంబంలో ఎవరూ ఎదగకూడదా?

బాబాయ్‌కి మంత్రి పదవిచ్చి, తనకు పోటీగా తీసుకొచ్చారని జగన్‌రెడ్డి చెప్పడం నిజంగా హాస్యాస్పదం. ఆయన చెప్పిన బాబాయ్ గతిఏమైందో అందరం చూశాం. ముఖ్యమంత్రిగా ఉండి బాబాయ్‌ని చంపిన వారిని శిక్షించలేని స్థితిలో జగన్ ఉన్నాడంటే, బాబాయ్‌పై, ఆయన కుటుంబంపై ఎంత ప్రేమ ఉందో అక్కడే అర్థమవుతోంది. షర్మిల తెలంగాణలో పార్టీపెట్టి, కాంగ్రెస్ గెలుపుకోసం పనిచేశారు. కాంగ్రెస్‌పార్టీ ఆమెను నమ్మి ఏపీ పగ్గాలు అప్పగించింది. రాజకీయంగా కాంగ్రెస్ విధానం అది. దానికి తెలుగుదేశంపార్టీకి ఎలాంటి సంబంధం లేదు. నా కుటుంబాన్ని విడదీసి నాపై పోటీ పెట్టారంటున్న జగన్ మాటలు వింటుంటే, రాజకీయాల్లో ఆయన తప్ప ఆయన కుటుంబ సభ్యులెవరూ ఎదగకూడదనే వైఖరి కనిపిస్తోంది. ఎవరైనా ఆయన్ని కాదని ఎదగడానికి ప్రయత్నిస్తే, వారిపై జగన్‌రెడ్డి ఎదురుదాడి చేస్తాడా? కాంగ్రెస్‌పార్టీ నిర్ణయానికి కట్టుబడి షర్మిల ఎక్కడైనా పోటీచేయొచ్చు. అన్న పరిపాలన.. ముఖ్యంగా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన జగనరెడ్డి పాలనపై షర్మిల మాట్లాడుతోంది అంటే అవన్నీ ప్రజల ఆలోచనలు కాబట్టే. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీలోకి వెళ్లింది.జగన్‌రెడ్డి వైపు ఉన్న తమ ఓటు బ్యాంక్‌ను ఎలారాబట్టుకోవాలనే దాని పైనే కాంగ్రెస్ ఆలోచిస్తున్నట్టు ఉంది. జగన్ కుటుంబం మధ్య చిచ్చుపెట్టాల్సిన అవసరం చంద్రబాబుకి లేదు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు ఎప్పుడూ పద్ధతితో కూడిన, విలువలతో కూడిన రాజకీయాలే చేశారు తప్ప, ఎక్కడా తప్పుడు మార్గంలో వెళ్లలేదు. తన చెల్లి చేస్తున్న విమర్శలు ప్రజలు నమ్మకుండా చూడాలన్న దురుద్దేశంతోనే జగన్‌రెడ్డి చంద్రబాబుపేరు తీసుకొస్తున్నారు. అలా అనడం జగన్‌రెడ్డి రాజకీయ ఎత్తుగడలో భాగమేనని షరీఫ్ స్పష్టం చేశారు.

# మైనార్టీల నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపిస్తాం: పవన్



అమరావతి: తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మైనార్టీల నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపిస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. గురువారం నాడు జనసేన కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా క్రైస్తవ మత పెద్దలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి తన స్వార్థం కోసం మతాన్ని వాడుకునే వ్యక్తే తప్ప జీసస్ వాక్యాలు పాటించే వ్యక్తి కాదని చెప్పారు. జీసస్ వాక్యాలను సీఎం జగన్ పాటిస్తే ఏపీని ఇబ్బందుల పాల్జేసేవాడు కాదన్నారు. మైనార్టీల హక్కుల పరిరక్షణకు జనసేన అండగా ఉంటుందని తెలిపారు. తన మతాన్ని ప్రేమించి... ఇతర మతాలను గౌరవించేవాడే ప్రజలకు న్యాయం చేయగలడని అన్నారు. పాస్టర్లకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి బుట్టదాఖలు చేశారని మండిపడ్డారు. తాను మతాల గురించి మాట్లాడే సందర్భంలో కొంత మందికి ఇబ్బంది కలగవచ్చని... అందుకు కారణం ఒక విధమైన అభద్రతా భావమని తెలిపారు. ఈ రాజకీయ నాయకులు సెక్యులరిజం అనే పదాన్ని ఓటు బ్యాంకుగా మలిచేశారన్నారు. మైనార్టీలపై దాడి జరిగినప్పుడు మాత్రమే అందరూ మాట్లాడతారని పవన్ కళ్యాణ్ చెప్పారు.

### క్రిస్టియన్లకు అండగా నిలబడతా..

హిందువులపై దాడి జరిగితే ఎవరూ పట్టించుకోరన్న భావన సమాజంలో పెరిగిపోయిందన్నారు. ఇలాంటి వ్యవహారాల్లో పలు పార్టీల్లోని నేతలు రాజకీయాలకు అతీతంగా ప్రవర్తించాలని కోరారు. జగన్ హయాంలో 517 దేవాలయాలు అపవిత్రమయ్యాయన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక క్రైస్తవ సమాజం ఇలాంటి పనులకు పాల్పడుతోందన్న భావన అంతర్గతంగా పెరిగిపోతుందని.. ఇది ప్రమాదకరమని హెచ్చరించారు. తాను ఇలాంటి రుగ్మతలను పూర్తిగా తీసేయాలన్న లక్ష్యంతో మాట్లాడతానని అని చెప్పారు. క్రిస్టియన్ల మనోభావాలకు, ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగితే జనసేన తరఫున క్రిస్టియన్ మైనార్టీల పక్షాన బయటకి వచ్చి వారికి అండగా నిలబడతానని ధైర్యం కల్పించారు. జగన్ మాదిరిగా తాను మాటలు చెప్పనని. మాట ఇచ్చే ముందే ఆలోచించి మాట్లాడుతానని పవన్ కళ్యాణ్ అన్నారు.

### ఏ హామీని జగన్ నిలబెట్టుకోలేదు

ఏపీవ్యాప్తంగా 97 వేల మంది పాస్టర్లకు గౌరవ వేతనం ఇస్తామని చెప్పిన జగన్ ఇప్పుడు 8500 మందికి మాత్రమే ఇచ్చారని ధ్వజమెత్తారు. మాట ఇస్తే కచ్చితంగా నిలబడాలని, రాజకీయ నాయకుడి మాటకు చాలా విలువ ఉంటుందన్నారు. మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు , ఉద్యోగులకు గౌరవ వేతనం.. ఏ హామీని జగన్ నిలబెట్టుకోలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన క్రైస్తవులకి ఎప్పటికీ వ్యతిరేకం కాదన్నారు. క్రిస్టియన్లకు గౌరవం ఇవ్వడం అనే అంశాన్ని తాను ఇంటి నుంచే మొదలుపెడతానని చెప్పారు. ఎన్నికల కోసం తాను నటించనని... తాను సత్యాన్ని చెప్పడానికే నిర్ణయించుకున్నానని తెలిపారు. మైనార్టీలకు కేటాయించిన నిధులు క్రిస్టియన్ మైనార్టీలకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఈ అంశం మీద విచారణ జరిపి వారికి అందాల్సిన నిధులు వారికి ఇప్పించే ప్రయత్నం చేస్తానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ఆరోగ్యశ్రీని నీరుగార్చిన జగన్: అశోక్‌బాబు

- ఆసుపత్రులు, ప్రభుత్వ పంతాలతో గాల్లో దీపాల్లా పేదల ప్రాణాలు
- ఆరోగ్యశ్రీ పరిధి పెంచామనడమే తప్ప పేదలకు ఒరిగింది శూన్యం
- వైద్య చికిత్సల పరిమితి రూ.25 లక్షలకు పెంపు బూటకం
- తండ్రి ప్రవేశపెట్టిన గొప్ప పథకాన్ని నీరుగార్చిన ఘనుడు జగన్‌రెడ్డి
- వైద్యరంగంలో జగన్ సాధించిన ఘనత నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ. 1200 కోట్లు బకాయిపెట్టడమే



అమరావతి: జగన్‌రెడ్డి హయాంలో దారుణంగా దెబ్బతిన్న వ్యవస్థల్లో ప్రధానమైంది వైద్యారోగ్యశాఖ అని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు అన్నారు. ఆరోగ్యశ్రీ పరిధితో పాటు,చికిత్సల వ్యయంపెంచానని గొప్పలు చెబుతున్న ముఖ్యమంత్రి మాటలు, పెద్ద పళ్లెంలో భోజనం పెడుతున్నాననే సామెతలా ఉన్నాయని ఎద్దేవా చేశారు. అంతా బాగుంటే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు వైద్యసేవలు అందించేది లేదని బోర్డులు ఎందుకు పెట్టాయో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి సర్కార్ ఆరోగ్యశ్రీ సీలింగ్ లిమిట్ రూ.25 లక్షలకు పెంచినా.. 2500 జబ్బులకు వైద్యం అందిస్తున్నట్టు చెబుతున్నా, ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు వైద్యసేవలు అందించబోమని ఎందుకు బోర్డులు పెట్టాయని ప్రశ్నించారు. తమకు రావాల్సిన రూ.1200కోట్లను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని ఎందుకు అడుగుతున్నాయి. ప్రభుత్వం పెంచిన ఆరోగ్యశ్రీ సీలింగ్ లిమిట్ కాలేయమార్పిడి, గుండె మార్పిడి వంటి పెద్దచికిత్సలకు సరి పోతుంది. పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా సామాన్య జబ్బులతో, ఇతర చిన్నాచితకా వ్యాధులతోనే ఎక్కువగా ఆరోగ్య శ్రీ ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. కొన్నిరకాల జబ్బులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల్ని ఆసుపత్రులు అంగీకరించే పరిస్థితిలేదు. తమకు ఉపయోగం అనిపించే, ఏ వ్యాధులకు చికిత్సచేస్తే తమకు నష్టంరాదో,అలాంటి వాటికే ఆసుపత్రులు వైద్యం అందించడానికి ఆసక్తి చూపుతున్నాయి. అలా అందించిన చికిత్సలకు సంబంధించే వైసీపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.1200కోట్ల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఆసుపత్రులు, ప్రభుత్వ పంతాల మధ్య సామాన్య ప్రజలు నలిగి పోతున్నారు. ఆరోగ్యశ్రీ సేవలు అందక ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్తే అక్కడ ఎలాంటి సౌకర్యాలు ఉండవు.దాంతో జగన్‌రెడ్డిపాలనలో నాణ్యమైన వైద్యసేవలు అందక ప్రజలప్రాణాలు గాల్లో దీపాల్లా మారాయనేది కాదనలేని వాస్తవమని అశోక్‌బాబు అన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కూడా వైద్యం అందడం లేదు

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు తమ వైద్యసేవల కోసం నెలకు ఇంతని డబ్బు కడుతున్నారు. అలాంటి వారికి కూడా నెట్‌వర్క్ ఆసుపత్రులు వైద్యం అందించడం లేదు. ఒక ఉద్యోగి గుండెకు స్టంట్ వేయించుకుంటే రూ.2లక్షలు ఖర్చయితే, ప్రభుత్వం దానికి అందించే రీయింబర్స్‌మెంట్ సొమ్ము కేవలం రూ.40 నుంచి రూ.50వేలు మాత్రమే. మిగిలిన సొమ్ము ఉద్యోగి భరించాల్సిందే. ఉద్యోగులు అంటే ఏవో తిప్పలు పడి వైద్యం చేయించుకుంటారు, మరి రిటైరైన పెన్షనర్ల పరిస్థితి ఏమిటని అశోక్‌బాబు ప్రశ్నించారు.

### డబ్బులు కడితేనే వైద్యం అని చెప్పేస్తున్నాయి

ఆరోగ్యశ్రీ గురించి ప్రభుత్వం, ముఖ్యమంత్రి డబ్బాలు కొట్టుకోవడం తప్ప, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది. ప్రజలైనా,ఉద్యోగులైనా డబ్బులు కట్టాకే వైద్యసేవలు అందిస్తామని ఆసుపత్రుల యాజమాన్యాలు ఖరాకండిగా చెబుతున్నాయి. తనతండ్రి పెట్టిన గొప్ప స్కీమ్ ఆరోగ్యశ్రీని, జగన్‌రెడ్డి ఇలా నీరుగార్చడం నిజంగా బాధాకరం. టీడీపీ ప్రభుత్వంలో ధరలపెరుగుదలకు అనుగుణంగా చికిత్సలకు అయ్యే వ్యయం పెంచాలని నిర్ణయం తీసుకొని, దాన్ని అమలుచేశాము. ఆ నిర్ణయాన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు కూడా అంగీకరించాయి. జగన్ ప్రభుత్వంలో చేసిన వైద్యసేవలకు ఎప్పటికప్పుడు డబ్బులు రావడంలేదని ఆసుపత్రుల యాజమాన్యాలు మొత్తుకుంటున్నాయి. గట్టిగా ప్రశ్నించే యాజమాన్యాలపైకి ప్రభుత్వం మున్సిపల్,ఇతరవిభాగాల్ని ఉసిగొల్పి భయభ్రాంతులకు గురిచేస్తోంది. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే కదా జగన్‌రెడ్డి అందించే సంక్షేమ పథకాల ఫలితం అనుభవించేదని అశోక్‌బాబు అన్నారు.

### హడావుడిగా 5 మెడికల్ కాలేజీలు ప్రారంభించి సీట్ల అమ్మకం మొదలెట్టాడు

కేంద్రప్రభుత్వ పథకమైన 'ఆయుష్మాన్ భారత్'కింద అందించే నిధుల్ని కూడా వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేసింది. నేషనల్ హెల్త్‌మిషన్ కింద అందించిన సొమ్మును జగన్‌రెడ్డి పక్కదారి పట్టించడంతో, కేంద్రం నిధులు పూర్తిగా ఆపేసింది. ఈ విధమైన అనాలోచిత చర్యలతో రాష్ట్ర వైద్యరంగాన్ని జగన్‌రెడ్డి దారుణంగా దెబ్బ తీశాడు. జిల్లాకో మెడికల్ కాలేజీ కడుతున్నానంటూ జగన్‌రెడ్డి హడావుడిగా 5 కాలేజీలు ప్రారంభించాడు. వాటిలో కేపిటేషన్ ఫీజు పెట్టాడు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో కూడా లక్షల్లో ఫీజులు కట్టేలా విధానాలు మార్చేశాడు.ఇదేరకమైన విధానమోఆయనే చెప్పాలి. ఇలాంటి పనులుచేస్తూ మెడికల్ కాలేజీలు తెచ్చినట్టు గొప్పగా చాటింపు వేసుకుంటున్నాడని అశోక్‌బాబు దుయ్యబట్టారు.

### తప్పుడు ప్రచారంతో మోసగించడంలో సిద్ధహస్తుడు

రూ.1000లు దాటిన ప్రతి చికిత్సకు ప్రజలు రూపాయికూడా చెల్లించాల్సిన పనిలేదని జగన్ చెప్పాడు. రూ.25లక్షలకు వైద్యఖర్చుల పరిమితి పెంచానన్నాడు. అవన్నీ పచ్చి అబద్ధాలని ఇప్పుడు జరుగుతున్నది చూస్తే అర్థమవుతుంది. తప్పుడు ప్రచారంతో ప్రజల్ని మోసగించడంలో జగన్‌రెడ్డి సిద్ధహస్తుడని చెప్పడానికి ఆరోగ్యశ్రీ గురించి చెప్పిన మాటలే నిదర్శనమని అశోక్‌బాబు స్పష్టం చేశారు.

### పేదల వైద్యసేవల కోసం రూ.1200 కోట్లు ఎందుకు చెల్లించడంలేదు?

ఫ్యామిలీ డాక్టరని, అదని, ఇదని జగన్ కోతలు కోశాడు. నిజంగా ఫ్యామిలీ డాక్టర్ అంటే ఒక్కో కుటుంబానికి ఒక్కో వైద్యుడు ఉండాలి. రాష్ట్రంలో బీపీఎల్ కింద ఉన్న కుటుంబాలెన్ని.. ఆయా కుటుంబాలకు సేవలందించడానికి తగినంత మంది వైద్యులున్నారా అంటే సమాధానంలేదు. 108-104 వాహనాలు తానే తీసుకొచ్చినట్టు విజయవాడలో వాటిని ప్రారంభిస్తూ కుయ్..కుయ్ అని అరుస్తూ గొప్పలు చెప్పాడు. ఇప్పుడు ఆ వాహనాలు ఎక్కడా సేవలు అందించే పరిస్థితిలేదు. 108-104 సిబ్బందికి జీతాల్లేవు. అలానే చంద్ర బాబు తీసుకొచ్చిన ఫీడర్ అంబులెన్సులు, తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్‌లను నిరుపయోగంగా మార్చాడు. చివరకు వైద్య, ఆరోగ్య రంగంలో జగన్‌రెడ్డి సాధించింది ఏమిటయ్యా అంటే నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.1200 కోట్లు బకాయి పెట్టడం. గత ప్రభుత్వ బకాయిలు తాను కడుతున్నట్టు భారీగా ప్రకటనలిస్తూ, ప్రచారం చేసుకునే జగన్ రెడ్డి ఇన్నేళ్లలో పెట్టిన బకాయిల్ని ఏ ప్రభుత్వం చెల్లించాలి? కాంట్రాక్టర్లు, ఉద్యోగులు, ఆసుపత్రులు సహా వివిధ విభాగాలకు పెట్టిన బకాయిలన్నీ రాబోయే ప్రభుత్వమే కట్టాలి. తాను ఎలాగూ ఏమీచేయలేదని జగన్‌రెడ్డికి కూడా అర్థమైంది. కనీసం ప్రజల్ని కాపాడే ఆరోగ్యశ్రీ చికిత్సలు అయినా సక్రమంగా అందేలా చూడాలి. తక్షణమే నెట్‌వర్క్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన రూ.1200 కోట్ల బకాయిలు చెల్లించి, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని అశోక్‌బాబు డిమాండ్ చేశారు.

# ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు బంద్

అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ, ఉద్యోగుల ఆరోగ్య పథకం వైద్య సేవలను గురువారం నుంచి యాజమాన్యాలు నిలిపివేశాయి. బకాయిల చెల్లింపులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఆర్భాటాల కోసం రూ.కోట్లు వెచ్చిస్తున్న సీఎం జగన్.. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు మాత్రం బకాయిలను చెల్లించడం లేదు. బిల్లులు చెల్లించకుండా యాజమాన్యాలను ప్రభుత్వం బెదిరిస్తుండడంతో ఇప్పుడు ఏ ఆసుపత్రికి ఆ ఆసుపత్రి స్వచ్ఛందంగా సేవలు నిలిపేయాలని నిర్ణయించాయి. దీనిపై యాజమాన్యాల సంఘం తరఫున ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. పెండింగ్ బిల్లులు భారీగా పెరగడం, వివిధ వైద్య ప్యాకేజీల ధరలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో ఆసుపత్రులు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాలనుకున్నవారు.ఉద్యోగులకు అన్ని రకాల వైద్య సేవలు నిలిచిపోనున్నాయి.




సేవల నిలిపివేతకు సంబంధించి ఆసుపత్రుల ఎదుట బోర్డులు ఏర్పాటుచేస్తామని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాల సంఘం ప్రతినిధి ఒకరు తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులకు ప్రభుత్వం రూ.1,200 కోట్ల వరకు బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ బిల్లులందక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని, నిర్వహణ కష్టమవుతోందని యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. సమస్యల పరిష్కారం కోరుతూ గత నెల 25నుంచే సేవలు నిలిపేస్తామని గతంలో ఆసుపత్రుల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. అప్పట్లో దీనిపై యాజమాన్యాలతో చర్చించిన ప్రభుత్వం వారిపై ఒత్తిడి తెచ్చి సేవలు కొనసాగించేలా చేసింది. ఈ చర్చలు ముగిసి నెల గడిచినా బిల్లుల చెల్లింపులో పురోగతి లేదు. దీంతో నెట్‌వర్క్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ కింద వైద్య సేవలు నిలిపివేశాయి. ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేసినట్లు నెట్‌వర్క్ ఆస్పత్రుల ముందు బ్యానర్లు ఏర్పాటు చేశారు. దీంతో అధికారులు రంగంలోకి దిగి ఆస్పతుల ముందు బోర్డులు తొలగించాలని ఒత్తిడి తెస్తున్నారు. కొన్ని చోట్ల స్వయంగా కలెక్టర్లు కూడా రంగంలోకి దిగారు. అయితే బ్యానర్లు తొలగించేందుకు నెట్‌వర్క్ ఆస్పత్రులు అంగీకరించలేదు. ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో కూడా ఆరోగ్యశ్రీ సేవలను నెట్‌వర్క్ ఆస్పత్రులు నిలిపివేశాయి.

# డబ్బులు తీసుకోలేదని రోజా ప్రమాణం చేస్తారా

**- పుత్తూరు వైకాపా కౌన్సిలర్ సవాల్**

తిరుపతి: మంత్రి రోజాపై పుత్తూరు వైకాపా కౌన్సిలర్ భువనేశ్వరి మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. మున్సిపల్ చైర్మన్ పదవిపై ఆశ చూపి తన నుంచి 40 లక్షల రూపాయలు రోజా తీసుకున్నారని భువనేశ్వరి ఆరోపించారు. డబ్బులు తీసుకోలేదని మంత్రి రోజా ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. అలా చేస్తే రోజాపై చేసిన ఆరోపణలకు క్షమాపణ చెబుతానని అన్నారు. తిరుపతిలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తాను తెదేపాతో కుమ్మక్కైనట్లు ఆరోపిస్తున్నవారు.. అందుకు సాక్ష్యాలు చూపెట్టాలన్నారు.



### ప్రజల భూములు దోచుకోవడానికే

# తుగ్లక్ చట్టాలు

**- మాజీమంత్రి దాడి వీరభద్రరావు విమర్శ**



అమరావతి:దొంగచేతికి తాళాలు అప్పగించిన విధంగా ప్రజల రెవెన్యూ రికార్డులు మొత్తం వైసీపీ నేతలకు అప్పగించేందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, భూ సమగ్ర సర్వేలను వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని టీడీపీ నాయకుడు, మాజీమంత్రి దాడి వీరభద్రరావు విమర్శించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టాలు ప్రజల రెక్కల కష్టంతో సంపాదించిన ఆస్తులు దోచుకోవడానికేనని గురువారం ఒక ప్రకటనలో దాడి ఆరోపించారు. న్యాయ వ్యవస్థను కాదని రెవెన్యూ వ్యవస్థకు ఏ విధంగా అధికారం ఇస్తారు? రెవెన్యూశాఖకు అధికారాలు అప్పగిస్తే ప్రజల ఆస్తులకు రక్షణ ఏ విధంగా ఉంటుంది? న్యాయస్థానాల్లో పరిష్కరించాల్సిన వివాదాలను రెవెన్యూశాఖ పరిష్కరించేలా ఉత్తర్వులు ఇవ్వడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా? ప్రజలు కష్టార్జితంతో సంపాదించుకున్న ఆస్తులకు, వారసత్వంగా వచ్చిన ఆస్తుల పట్టాల్లో కూడా జగన్ బొమ్మను ఏ విధంగా ప్రచురిస్తారు? సర్వే రాళ్లపై కూడా జగన్ బొమ్మలు వేయడం ప్రచార పిచ్చికి పరాకాష్ట కాదా? సీఎం క్యాంప్ ఆఫీస్‌లో సీఎం డిజిటల్ సిగ్నేచర్‌కే రక్షణలేదు, ప్రజల చేతికి ఒరిజినల్స్ ఇవ్వకుండా జిరాక్సులు ఇచ్చి ఆస్తుల పత్రాలు డిజిటలైజేషన్ చేస్తే ఏ విధంగా భద్రత ఉంటుంది? ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను చిల్లర వ్యాపారంగా మార్చారని దాడి దుయ్యబట్టారు.

శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు రుషికొండలాంటి ఎన్నో కొండలను, గుట్టలను మింగేసిన వైసీపీ నేతలు వారి దోపిడీని చట్టబద్ధం చేసుకునేందుకు దొడ్డిదారిలో దొంగ చట్టాలను తీసుకొస్తున్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ నేతల సిఫారసుల మేరకే రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో భూములు రిజిస్ట్రేషన్ చేయడం వంటి కొత్తసాంప్రదాయాలకు కూడా తెరలేపారు. రెవెన్యూ వ్యవహారాల్లో వైసీపీ నేతల జోక్యం ఏంటి? ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన రిజిస్ట్రేషన్ సేవలు కూడా ప్రైవేటుపరం చేయడం, అసైన్డ్ భూముల చట్టాన్ని తీసుకురావడం వంటివన్నీ వైసీపీ నేతల ప్రయోజనాల కోసమే.ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ 27/2023ను, జీవో నెం.572ను రద్దు చేసే వరకు పోరాడతామని దాడి వీరభద్రరావు స్పష్టం చేశారు.

## శిల్పా చక్రపాణి రెడ్డి అవినీతి బాగోతం బయటపెడతాం

- శ్రీశైలం టీడీపీ నేత బుడ్డా రాజశేఖర్ రెడ్డి



[illegible]

# ఓటర్ జాబితా పట్ల అప్రమత్తంగా ఉండాలి

- బూత్ ఇన్‌ఛార్జులు ఇంటింటికి వెళ్లి ఓటర్ పరిశీలన చేపట్టాలి
- ఈ నెల 29న అధినేత రా... కదలిరా... సభను విజయవంతం చేయండి
- టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పిలుపు



[illegible]

## టీడీపీలో చేరిన బారాషాహీద్ దర్గా మాజీ చైర్మన్



[illegible]

## ఆళ్లగడ్డలో దూసుకెళ్తున్న సైకిల్

- భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో భారీగా చేరికలు



[illegible]

## పీలేరులో 'రా.. కదలిరా' బహిరంగ సభను విజయవంతం చేయండి

- శ్రేణులకు నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి పిలుపు

[illegible]




[illegible]

# ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులు 1200 కోట్లను వెంటనే విడుదల చేయాలి

- ఆరోగ్యశ్రీ సేవలను తిరిగి పునరుద్ధరించాలి
- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి కృష్ణ
- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ



[illegible]


అమరావతి ఉద్యమానికి నేటితో
1500
రోజులు
అమరావతిని ఏకైక రాజధానిగా
కొనసాగించాలని రైతుల ఆందోళన